


# కాదన్న(మనిషి) కథ

సుధామ

'సుమా! ఎన్నాళ్ళ తర్వాతో మనం ఆ రోజు కలుసుకోవడం నాకెంత ఆనందాన్ని కలిగించిందో మనం విడిపోయే సమయం అంత బాధ కలిగించింది. ఆ విడిపోవడం కూడా చాలా విచిత్రంగానే జరిగింది. బహుశా నీకు నామీద చాలా కోపం వచ్చుంటుంది. అన్ని విషయాలూ మాట్లాడి ఆ విషయం గురించి ఫ్రీగా మాట్లాడలేదని, మాట తప్పించేశానని అనుకుంటున్నావని నాకు తెలుసు. కానీ సుమా! అప్పట్లో నీకు చెప్పినా నువ్వు నమ్ముతావన్న నమ్మకం నాకు లేకపోయింది. నిన్ను మాటల్లో నేను నొప్పించలేననిపించింది.

* * * *

"నువ్వు చాలా తొందర పడ్డావనుకుంటున్నాను లతా! నిజం చెప్పు—నువ్వు అతన్ని కాదనడానికి ఏదేనా కారణం. మరి నిజంగా ఏదే కారణం అయితే ఈ రోజు నువ్వు పై చదువులకు వెళ్ళడానికి బదులు ఈ గుమాస్తా ఉద్యోగంలో ఎందుకు చేరినట్టు. అతని లాంటి మనిషి నీకు మళ్ళీ దొరకడు."

"ప్లీజ్ సుమా! ఆ విషయం వదిలెయ్."

"నువ్వు మాట తప్పించడానికెందుకు ప్రయత్నిస్తున్నావ్! జరిగిందాంట్లో నీ తప్పేం లేకపోతే నువ్వు సమస్యార్థిగా కావాలనే అతన్ని తిరస్కరించావా—అందుకు నీకేమైనా పశ్చాత్తాపం లేదా? అయితే ఆ విషయాన్ని కూడా కాజువల్‌గా తీసుకుని మాట్లాడ్డానికేం! నేను నీ స్నేహితురాలిని కదా—నాతో చెప్పడానికేం?"

"ఏముంది చెప్పడానికి!"

"ఏం లేదటావ్! నీ అంతట నువ్వేగా అతన్ని కావాలనుకున్నావ్! మళ్ళీ మరి మనసెందుకు మార్చుకున్నావ్! అతనిలో ముందు తెలియనిదీ, తర్వాత తెలిసిందీ ఏమిటి? అసలు అతన్నంతా అర్థం చేసుకున్నట్టు అతనితో కలిసి జీవించాలన్న ఆలోచనకు ఎలా వచ్చావ్!"

"సుమా! నీకర్థం కాదు"

"అర్థమయ్యేలా నువ్వు చెప్పొచ్చుగా?"

"ఏముందని చెప్పమంటావ్?"

"ఏమీ లేకుండానే నిర్ణయానికెందుకొచ్చావ్?"

"..."

"అతను చెడ్డవాడా?"

"ఊహూ.."

"పోనీ మంచి పొజిషన్లో లేడా..నిన్ను పోషించలేడా..ప్రేమించలేడా?"

"నేను అవేం కాదనలేను."

"మరింకేమిటి? ఇప్పటికీ కూడా అతను నిన్ను ద్వేషించలేక పోతున్నాడు తెలుసా! అతన్ని చూస్తే నాకే జాలేసింది. ఎందుకతన్ని చేజేతులా వదులుకున్నావో తెలీడం లేదు. పై చదువులు సాగనీ, ఉద్యోగం చేయనివ్వడనీ ఎందుకనుకున్నావో తెలీడం లేదు. అయినా పెళ్ళయ్యాక చదువుకోకూడదా, ఉద్యోగం చేసుకోకూడదా.."

"లేదు సుమా! మా ఇద్దరికీ కుదరదు. మాకు అభిప్రాయభేదాలు వస్తాయి. కోరి అలాంటి జీవితంలోకి అడుగు పెట్టడం ఎందుకు?"

"అభిప్రాయభేదాలు రానిదెవరికే పెళ్ళిమొగ్గా!

నిజానికి పరస్పర విరుద్ధమైన వ్యక్తుల వైవాహిక జీవితం ఫలించినంతగా ఒక్కటిగ్గానా ఏకాభిప్రాయం కుదిరిన వాళ్ళ జీవితం ఉండదు. అది నీరసంగానూ, నిస్సారంగానూ ఉంటుంది."

"నిన్ను తను రాయబారం పంపాడా!"

"ఛ! అతనికాలాంటి సరం లేదే! అయినా పాగవాడు ఎలాగయినా బతగ్గలడు కానీ పంచవాడు, నిన్ను నమ్మినవాడు కాబట్టి అలా బతుకలేక నీ ల్లో బతుకును పాడుచేసుకుం టున్నాడన్న బాధతో నేనే అంటున్నాను."

"అతన్ని ఏమీ అలా అనటం లేదే"

"పిచ్చిగా మాటాడకే! అసలు నిన్ను కదపడం వాదే బుద్ధి తక్కువ. నీ ఖర్మ నీలాంటి తిక్కదాని కోసం బాధపడే అతని ఖర్మ. నాదేం పోయింది. మధ్యలో ఏదో స్నేహితురాలివి కదా అని. . ."

"అంటేనా, లేక అతనూ, మీవారూ స్నేహితులు


ఎప్పుడూ మొహం చిటపటలాడించని వాడు. అన్నీ నిజమే. అతను పరుషంగా మాట్లాడడం వినలేదు. చూడలేదు అన్నావ్ అదీ నిజమే. కానీ నా విషయం. . నా విషయం. . మా ఇద్దరికీ ఎలా పరిచయమైందో తెలుసా! నిజానికి అతని వ్రాతలే అతన్ని నాకు పరిచయం చేశాయి.

● ● ●

"శేఖరం కథ చదివావా ఈవారం పత్రికలో. చాన్నాళ్ళ తర్వాత మంచి హాస్యకథ చదివానన్న తృప్తి కలుగుతుంది తెలుసా!"

"అవునుగానీ అరుణా! తనేదో కవితల సంకలనం వేశాడట కదా! మంచి సెటైర్, ప్రోగ్రెసివ్ థాట్స్ ఉన్న కవి అని మొన్న సాహిత్య సంచికలో రివ్యూ వచ్చింది."

"మంచి యంగ్ తెలుసా! లెక్చరర్‌గా చేసు



ఆదాసంగతి ఫోటో — ఎస్. విశ్వనాథ్

కాబట్టి మీవారూ, నువ్వూ కలిసి ఏదైనా కంకణం కట్టుకున్నారా!"

"పేపర్లలో జీవితాలు భాగుపడవని నాకు తెలుసే! కానీ మన్నింతమైన విశ్వాసపు దాటిని మీ రెక్కడో తెంచేసుకున్నారు."

● ● ●

నిజం సుమా! నువ్వన్నది నిజం. విశ్వాసపు దారు తెగిపోయింది. దానికి కారణం నేను కాదు. అతనే అంటే నువ్వు నన్ను నమ్మవు. ఎందుకంటే నిజంగా అతను ఎవరూ వేలెత్తి చూపగల దుర్గుణాలు కలిగినవాడు కాదు. అంటం అంటే అతను నిర్మలం కాబోచ్చు. కానీ చూపని అతనిలో ఏ లోపమూ కనబడదు. నీకూ, నీ వారికీ స్నేహితు లందరికీ అతను పంచవాడు, మెచ్చదగ్గాడు,

న్నాడు."

"రేడియోలో వాయిస్ వస్తూంటుందే..."

"ఏమోలే! ఆ మధ్య జాబ్ ఛేంజి చేస్తున్నాడని విన్నా."

"అవునుగానీ అతా! మీ అక్కయ్యకు పర్సనల్‌గా తెలుసట కదా!"

"ఈ మాటు ఇంట్రడ్యూస్ చేయవే."

"ఏమే! అతనిమీద దేమయినా గాలి మళ్ళు తూందా?"

"ఫోండే! మీనీ మైండెడ్‌గా ఆలోచిస్తా రెప్పుడూ."

"తప్పేం ఉందేం! అది వయసు సహజం."

"అయితే మటుకు అలా పిచ్చిపిచ్చిగా మాట్లాడ్డ మేనా..."

"నువ్వేమేనా అను, అతని లాంటివాడు దొరకడం... ఆ అదృష్టవంతురా లెవరోగానీ. . ."

● ● ●

అలాంటి వాతావరణం నన్నతని గురించి ఆలోచించేలా చేసింది. అక్కయ్య పరిచయం చేశాక అతని సమక్షంలో తొలిసారిగా నేను స్త్రీత్వం ఫీలయ్యాను. ఆ తరువాత మా మధ్య ఉత్తరాలు మొదలయ్యాయి. అతను సహజంగా కవి, రచయిత. ఆ ఉత్తరాలు మైమరపించేయి. ఎన్నెన్నోవిషయాలు గురించి ఎంతెంతో వ్రాసేవాడు. కొన్ని వేళల్లో అవి నాకు మార్గదర్శకాలు అనిపించాయి కూడా. ఆ సమయంలోనే అతనివైపు మొగ్గు చూపాను. అతనికి నే నెందుకు నచ్చానో, మొత్తం మీద పెళ్ళి గురించి ఆలోచించేదాకా వచ్చాం. ఇదంతా ఉత్తరాల్లోనే. ఆ తర్వాత ఈ ఉత్తరాలు ఇంట్లో బయటపడి అమ్మా, నాన్నా అడగడంతో అనుకున్న సంగతిచెప్పాను. వాళ్ళు వెడతారనీ, వాళ్ళ పెద్దవాళ్ళతో నిశ్చయం చేసుకువస్తారనీ నే ననుకోలేదు. నా కది చాలా తొందరపడడం అనిపించింది. ఆ విషయమే అతనికి రాశాను.

అతను "మావాళ్ళేదో మీ వాళ్ళ మంచి గుంజుకుంటా రనుకున్నావా! వాళ్ళు రావడంలో తప్పేం ఉంది. మాట్లాడుకోవడం మంచిదే కదా" అంటూ మొదలెట్టాడు.

వసూ! నిజానికి అక్కడినుంచే మొదలయింది అతని వ్యక్తిత్వ స్వరూపం. నేనెంతో సీరియస్‌గా తీసుకు రాసిన విషయం అతను మరెటో మోల్డ్ చేసి పరుషంగా తేల్చేశాడు. పట్టించుకోవాల్సిన విషయాలు పట్టించుకోవలసినంత పట్టించుకోక, పట్టించుకోనక్కర్లేనివి సీరియస్‌గా పట్టించు కుంటూ నిజానికి ఏ సమయంలో ఆత్మీయతతో చేరువ కావాలో ఆ సమయంలో అతని తత్త్వం బయలు కావడం మొదలెట్టింది.

నేను సైన్స్ స్టూడెంట్‌ని కదా! హృదయం బొమ్మ గీసి దాన్ని కొన్ని భాగాలుగా విభజించే గీతలు గీసి ఒక్కొక్క గదిలో ఒక్కొక్కటిగా స్నేహితులకు, ఇంటికి, ప్రేమకు, భర్తకు, సమాజానికి అని రాస్తే అతను పిచ్చిగా హేళనచేసినట్లయి, హృదయాన్ని అరలు అరలుగా ముక్కలు చేసి పంచడం తనకు నచ్చదనీ, అదొక పాత్ర వంటిదనీ, అందులో ఏ పదార్థం పోస్తే అదే నిండుగా ఉంటుం దనీ, ఆ పాత్రలో ఏది నింపినా ఒక్కదాన్నే ఒక్కసారి నిండుగా నింపాలని— ఏదో రాసుకొచ్చాడు సమాధానంగా. నాకేమిటో గుండె సూదితో గుచ్చి నట్లయింది... అదేదో పొయిటిక్‌గా రాశాడని నీలాంటి వాళ్ళనవచ్చు. కానీ హృదయంలో ఒక భాగంలో స్నేహితులని, మరొక భాగం ప్రేమకని, వేరొకటి వివాహము—భర్త అని రాసినంతమాత్రాన తననేదో కించపరిచానని, తక్కువ చేసినట్టయిందనీ, ప్రేమ నలుగురికీ పంచేదని అంటే తననేదో వంచించాననీ అన్నట్టు భావించే అతని సంకుచితత్వ నైజం అందులోనే తెలియడం లేదా. ఆ నైజం మంచితనం, అమాయకత, సెన్సిటివ్‌నెస్ అని తీసుకోమంటావా! అదొట్టి సెంటిమెంట్. అతన్ని సెంటిమెంటల్ ఫెలో అంటే

కోపం. అంతెందుకు—నిజానికి కళానికి నీవు అని నాతో పిలిపించుకోవడమే ఇష్టం ఉన్నట్లు లేదు. కానీ ప్రేమికులు ఒకర్నొకరు నువ్వు అనుకోవడం అన్నది సాహిత్య సిద్ధాంతం కదా! కానీ దాన్ని వ్యక్తిగతానికి అంగీకరించేంతటి వ్యక్తిత్వం ఉండదని భావించాలేమో కూడా! సరదాగా ఒరే అని రాస్తే గింజుకుపోయేవాడే వసూ! అతను ఉద్రేకి—తొందరపాటెక్కువ.

* * *

"శేఖరం! ఇటెటు."

"ఇలా ఏకాంతంగా కూర్చుందాం."

"జనం ఎవరూ లేరిటు. పోదాం పద్దూ! ఎవరైనా చూస్తే బాగోదు."

"ఉహూ!. . .ఇలా కూచో. .నీ ఒళ్ళో తల పెట్టుకోనీ."

"ఇది పబ్లిక్‌పార్కు! లే! లే!"

"ఎవరూ లేరుగా."

"అదిగో వాడెవడో ఇటే వస్తున్నాడు."

"అబ్బ, వాడే పోతాడు లెద్దూ."

"ఉఠియే భై ఉఠియే! క్యాసమఝ్‌రే! జానా హైతో. . .కరనా హైతో—లాడ్జ్‌కో జావ్! యే పార్క్ హై ? కాన్ హై భై యే లడికీ. . ."

* * *

వాడు లాఠీ టకటక లాడించాడు. పార్కు కాపలాదారు.

నాకు తల తీసేసినట్లయింది. ఎందుకు శేఖరానికా వెర్రి! అనాడు నుసిసెంత కుంగిపోయిందో ఆ గూర్ఖా మాటలకు.

శేఖరం నామీద పుస్తకాల ప్రభావం, సినిమాల ప్రభావం ఉండనేవాడు. పుస్తకాల్లోని ఆదర్శాల అభిప్రాయాలు వల్లిస్తానని నాకు స్వయం వివేచన లేదనీ అనేవాడు. కానీ తాను రచించే రచనల్లో పాత్రల్లా ప్రవర్తించాలనుకునేవాడు. సంభాషణలతో సహా. జీవితానికీ, రచనకూ మధ్య అగాధం లేకుండా చూసుకోవడం రచయిత నిజాయితీకి నిదర్శనం. అదీ అభ్యుదయ రచయిత ధోరణి కావాలనేవాడు. నిజమే కానీ ఇదా చూసుకునే పద్ధతి! కథల్లోని ప్రేమికులు, సినిమాల్లోని హీరో హీరోయిన్ను ప్రవర్తించేట్లు ప్రవర్తిస్తే ఎలా? .

వసూ!

నిజం చెబుతున్నాను. అతను కవి, రచయిత, భావుకుడు. మంచి పొజిషన్‌లో ఉన్న ఉద్యోగి, సమాజంలో పేరు ప్రతిష్ఠలుకలవాడు, మంచివాడు. అన్నీ నిజం! కానీ నాకు కావలసింది భర్త! రక్షణ ఇచ్చే వ్యక్తి. వ్యక్తిగా అతనిలో ద్వంద్వ నైజం ఉంది. అతని సెంటిమెంట్ అతనే బయటపెట్టుకున్నాడోసారి. అది నా ప్రేమకొక పెద్దపరీక్షలాగా. అతని కలం పేరు 'రాజా.'

* * *

లతా!—


రాజాకు నీవు రాసిన ఉత్తరం అందింది. కానీ నువ్వు రాయాల్సింది శేఖరానికి. బాగా ఆలోచించుకో నువ్వు ప్రేమిస్తున్నది శేఖరాన్నో, రాజానో. రాజా మంచి రచయిత, కవి. కానీ రాజాకు కావలసింది శేఖరం జీవితం. రాజా చస్తే శేఖరం జీవిస్తాడు. శేఖరం లేకున్నా రాజా బతుకుతాడు. కానీ రాజా శేఖరమూ, నువ్వూ ప్రేమించుకున్నారనీ పెద్దల ద్వారా పెళ్ళి కూడా చేసుకుంటున్నారనీ తెలిసి ఎంతో ఆనందించాను. కానీ రాజాకు తెలుసు—శేఖరం అసలు సంగతి. శేఖరం ఉద్రేకి, తొందరపాటు మనిషి. చపల చిత్తుడు, కామోద్రేకి, అనుమానం మనిషి, సంకుచితుడు. మరి రాజా దృష్టిలోని ఈ శేఖరం సంగతి తెలిసీ నువ్వు శేఖరాన్ని ప్రేమిస్తున్నావా, రాజాలో ఏకీభవిస్తావా?—ఈ రాజా, శేఖరాల ద్వంద్వ వైఖరిని ఏకం చేసి శేఖరాన్ని ఒక వ్యక్తిగా తీర్చిదిద్ది అతనితో సుఖసంతోష ఆరోగ్యాలతో సంతృప్తిగా జీవించగలవా. నీవు రాసే ఉత్తరంలో దీనికి సమాధానం ఉండాలి.

ఇట్లు
శేఖరం

ఉద్యోగాలు చేయడానికి మీ కుటుంబం నీమీదే గా ఆధారపడిలేదే! నీ చదువు వంకన నేనెందు కాగాలి? అసలు నువ్వు చదవాల్సిన అవసరం ఏముంది? నీ చదువు నెవర్ని ఉద్ధరించను' అంటూ వ్రాసుకు వచ్చాడు. రాత్రింబవళ్ళు కష్టపడి డిగ్రీ అందుకోబోయే ఫైనల్ పరీక్షలు వ్రాసే తరుణంలో నాకతను రాసేఉత్తరాలతీరు అలాగేనా ఉండవలసింది?

వసూ!

మాటల్లో చెప్పలేను—అప్పుడు నేననుభవించిన నరకం. ప్రేమేపంజరం అవుతుందా! ప్రేమించే రోజుల్లో అతను రాసిన ఉత్తరాలు ఎలా ఉండేవి. పెళ్ళి నిర్ణయాలకు వచ్చేసరికి, భవిష్యత్తుకు బాట వేసుకునే తరుణంలో అతని ఉత్తరాలు భయానకాలుగానూ, శాసనాలుగానూ కనిపించసాగాయి. వలపు వూహలు ఇగిరిపోయి అతని సెంటి—



మధుపానం

ఫోటో — కె. సురేంద్రబాబు

* * * *


'రాజా!' అని ప్రేమగా సంబోధిస్తూ నేను రాసిన ఉత్తరానికి స్పందించి అతను ఉత్తరం రాసిన తీరుచూశావా వసూ—ఇది! ప్రేమగాపిలిచే పిలుపును కూడా గ్రహించక దాన్నొక సవాలు చేసే ఈ ధోరణిని భరించగలమా!

వసూ! అసలు సంగతి రాస్తున్నాను.

నేను ఫైనల్ పరీక్షలకు తయారవుతుంటే పెళ్ళికి తొందర చేస్తూ అతను ఉత్తరాలు రాస్తున్నాడు. ఇంకా పరీక్షలవలేదనీ, అయినా ఇంకా చదవాలని ఉందనీ రాస్తే దాన్ని తీసుకోవాల్సిన తీరున గ్రహించకుండా వక్రభాష్యం చేసి 'మీ అక్క పెళ్ళి కాలేదని అడ్డు పెడుతున్నావా? అసలు పెళ్ళయ్యాక చదువుకోరాదా? అసలు నువ్వు చదవాల్సిన అవసరం ఏముంది. నువ్వు చదివి

మెంట్లు, అతను నిర్ణయాల విషయంలో అవలంబించే పద్ధతి, పెళ్ళికోసం చేసే పోరు అన్నిటికన్నా ముఖ్యంగా ఆ ఉత్తరాల తీరు నన్ను ఆందోళన పరిచాయి. నిజానికి వ్యక్తిగతంగా మేం కలిసి తిరిగింది పదిరోజులే. మా పరిచయానికి, అవగాహనకి అసలంతా ఉత్తరాలే కదా ప్రాతిపదికలు, వారధులు. అవే అలా మారిపోయాక ఇంకేం చేసేది?

అతని వ్రాతలే నన్నతనికి చేరువ చేశాయి. ఆ వ్రాతలే అతనికి నన్ను దూరం చేశాయి. ఆ ఉత్తరాలను నేను భరించలేకపోయాను. అవి బాధకు, గాయాలకు పర్యాయపదాలుగా మారాయి. అక్షరాలను శతఘ్నులను చేసి ఉత్తరాలతో జీవితాన్ని యుద్ధరంగం చేశాడు శేఖరం. అతను సమున్నత కలంగల మంచి రచయిత కావడమే, కవి కావడమే దీనికి కారణం. నేను రాసిన ప్రతి వాక్యానికీ వెంటనే




సమాధానం రాసేయాలన్న మంచితనం, చెప్పదలుచుకున్నదాన్ని సూటిగా, పదునుగా, బలంగా చెప్పగలిగే రచన చేయగల్గడం, కన్నీటిని ప్రవహించగల కవిత్వం అల్లగల్గడం—ఇవే అతని తత్వాన్ని ఉత్తరాలుగా తీసుకొచ్చి క్రుంగదీసి అతనిమీద నా ప్రేమ విశ్వాసాన్ని తెంచివేశాయి.

నిజంగా శేఖరం రచయిత కాకపోతే, అతను రాజాగా ప్రసిద్ధుడు కాకపోతే వట్టి శేఖరమే అయ్యుంటే అతని కీ ద్వంద్వ వైఖరి ఉండేది కాదు. అతని ఉత్తరాలు ఇలా కాటేసే బలమైన పద సమూహ సర్పాలను నింపుకున్న వలపుబుట్టలు అయ్యుండేవి కావు. నిజంగా తను సంకుచితుడు. ఆతనిలోని రచయితనెల్లడించే అభ్యుదయ భావాలను ఆతనిలోని వ్యక్తే భరించలేడు. రచయితల బలహీనత కాబోలు అది. ప్రతి చిన్న విషయాన్నీ భూతద్దాల్లోంచి చూసి పెంచి పెద్దది చేసి కథలు వ్రాసుకుంటే బావుండవచ్చు కానీ, జీవితంలో అలా చేస్తే నుసుగడే దుర్భరం అవుతుందని శేఖరానికి తెలీలేదు. అతని ఉత్తరం ఎంత పెద్దదయితే అంత కాటు వేసేదనుకున్నాననుగానీ, రెండు పంక్తుల్లో ప్రాణాన్ని రెపరెపలాడించే కాలసర్పం విషం అతని పదబంధాల్లో ఉంది.

పాలు తాగే పాము, కోరలు తీసేసినట్లుండే పాము, వలపు నాదస్వరానికి తలూపి నృత్యం చేసే పాము, మెలికలు తిరుగుతూ జరజరా పాకి అబ్బురపాటు, దిగ్భ్రమ కలిగించే పాము, నెత్తిమీద మణికల విలువైన పాము—శేఖరం మంచివాడు, నవ్వుతూ కబుర్లాడేవాడు, పిచ్చిగా ప్రేమించే వాడు. తన రచనలతో, ప్రతిభతో అలరించేవాడు. లెక్చరర్ ఉద్యోగం చేస్తున్నవాడు. కానీ పాముతో సంసారం చేయలేము. శేఖరానికీ, నాకూ కుదరదు.

వసూ!

మనిషి మంచివాడే—కానీ ఆ మనిషికీ, నాకూ వారధి వేసినవి ఉత్తరాలు. అతన్ని అర్థం చేసుకోడానికీ, అవగాహన పరుచుకోడానికీ అవే సాధనాలు. అవి కాటేసే పాముల్లా అయ్యాయి.

ఏ వ్రాతలు చదివి అతని ఆకర్షణకు లోనయ్యానో ఆ వ్రాతల్లోని రెండోకోణం నాకు వెల్లడయింది. ఆ ఉత్తరాల కోణం ఎప్పుడూ నాకే పరిమితమైంది. ఎందుకంటే అది పాఠకుల కొసం అతను రాసేది కాదు. ఆ కోణాన్ని నేను భరించలేను. అంతకన్నా అతని ఉత్తరాలు అందుకునే ప్రియురాలికన్నా అతని కథలు చదువుకునే ఒక పాఠకురాలిగా మిగిలిపోవడమే నయం.

నా పై చదువు, ఉద్యోగం అతనిలోని రచయిత ప్రోత్సహిస్తాడు. కాని నాతో సంసారం చేసేది ఆ రచయిత కాదు కదా! ఆ వ్యక్తి.

వసూ! ఇంకో విషయం చెప్పనా—అతనే రాసినట్టు రాజా చచ్చిపోతే అతనిలోని శేఖరం మిగులుతాడు. ఆ శేఖరం రాజా లేనప్పుడు ఎలా ఉంటాడనేది కదా నేను పట్టించుకోవాల్సింది. నాకు కావలసింది. ఆ విషయాన్ని అతనే భయంకరంగా చెప్పాడు నా ప్రేమకొక పరీక్షలాగా. నాకు ధైర్యం ఇవ్వాల్సింది పోయి, సంఘంలోని భరోసా ఇవ్వాల్సింది పోయి తన వ్యక్తిత్వం బలంగా లానే భయపెట్టాడు. ఇక శేఖరం పోతే రాజా హాయిగా బ్రతుకుతాడన్నాడు. శేఖరం పోయి రాజా బతకడం అంటే అతను ఒక పరిపూర్ణ కళాకారుడిగా రాజాలా కీర్తి ప్రతిష్ఠలు గడించడం, మరింత ఖ్యాతిగల రచనలు చేయడం. అంటే 'రాజా' అధిగమించడం.

రాజాగా బ్రతకదల్చుకున్నాడో, శేఖరంగా చావదలుచుకున్నాడో తేల్చుకోవలసింది అతనే. తేల్చవలసింది నేను కాదు. నేనతన్ని తిరస్కరించాను. సంకుచితుడని కారణం చెప్పాను. అతను నిజంగా విశాల హృదయుడు, అభ్యుదయశీలే అయి కేవలం నా ప్రేమ మూలకంగా సంకుచితుడయినట్లయితే నా తిరస్కరణ అతని సంకుచిత్వాన్ని పోగొడుతుంది. నా తిరస్కరణతో అతను బెంగపడి, క్షోభించి తన రచనలు అన్నీ మానేసి కేవలం శేఖరంగా మిగిలిపోయినా నా తిరస్కృతి శేఖరం వ్యక్తిత్వాన్ని మారుస్తుంది, నయమవుతుంది. లేదా తనలోని శేఖరాన్ని చంపుకుని అతడు తన రచనా వ్యాసంగంలో మరింత పేరు ప్రఖ్యాతులు పొంది అభివృద్ధి చెందితే తెలుగుదేశం మరో మంచి రచయితను సంపాదించుకుంటుంది. ఏ విధంగానైనా అది తన మేలుకోసమే. నా తిరస్కరణ అతన్ని సంగ్రామంలో ఒక ఉత్తమ శ్రేణి కవిగా, రచయితగానైనా చేస్తుంది లేదా ఒక విశిష్ట వ్యక్తిత్వాన్ని సంపాదించడానికి హేతువయినా అవుతుంది.

జీవితంలోని ఏదో భగ్నతే ఉత్తమ కళాకారుడికి పునాది అంటారు. జీవితంలో ఎదురైన కష్టమే ఒక నిరాదరణే వ్యక్తిత్వ శిల్పాన్ని మలుస్తుందని అంటారు.

వసూ!

ఇప్పుడు చెప్పు. నా తిరస్కరణ సబబువునో కాదో.

వసంతను పిచ్చిగా, గాఢంగా ప్రేమించాడని నాకు తెలుసు. అందుకే అతను మేలు పొందాలంటే నేనతని జీవితంలోంచి తప్పుకోవాలి. అది అతనికి బాధ కలిగించేదీ కావచ్చు. కానీ ఆ బాధ అతనికి అవసరం. అదే అతన్ని తీర్చి దిద్దుతుంది.

"చిత్తంలో ప్రతిదెబ్బ
సుత్తిదెబ్బగా కూర్చిన
కాసు మూర్తిని మించిన
మహిత శిల్పమే మన్నది"

ఇక నేనంటావా? అతను నాకు ఇష్టమే. అతన్ని నేను ద్వేషించలేను. కానీ అతను నా జీవితంలో ఇమడడు. మా ఇద్దరికీ కలవదు. నేను కాటు తిన్న దాన్ని. కానీ నేనే అతన్ని కాటేసినట్లు అందరూ అతని మీద సానుభూతి చూపిస్తారు. పైగ మగవాడు అతను ఎలాగైనా పుంజుకు పోతాడు. కానీ... నేనో... నా స్వప్న సుందర హర్మ్యం... నా వలపు తలపుల జీవితం అతని చేత భగ్నమైంది. అతని వ్రాతలు నా రాతను రాశాయి. నా జీవితం రణరంగమై నేను గాయపడ్డాను. నేను కారుస్తున్న కన్నీరు, నా హృదయం స్రోచ్చిన నెత్తురు ఎవరు చూస్తారు? నేనతన్ని మర్చిపోగలనా—మర్చిపోలేను. పొందగలనా. పొందలేను. ఎందుకంటే నాకూ, అతనికీ కుదరదు.

వసూ! నువ్వయినా అర్థం చేసుకో—నా జీవితం ఏమైపోతుందన్న బాధ లేదు. ఒక వ్యక్తి ఉన్నతికి అడుగున పరిగిందానిగా మిగిలిపోయినా చాలు నాకు. నాకింకే గుర్తింపూ వద్దు.

—నీ లత."